30-03-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 190 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



ఉగాది శుభాకాంక్షలు
పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు "విశ్వావసు నామ" సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.
మోతె రఘు తిరుపతి రెడ్డి
సిఎండి, జయభేరి దినపత్రిక



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

## 20 మంది మావోయిస్టులు మృతి
## ఇద్దరు జవాన్లకు గాయాలు

2 లో

ఛత్తీస్ గఢ్ మరోసారి తుపాకుల మోతతో దద్దరిల్లింది. సుక్మా జల్లాలో శనివారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లాలోని గోగుండ కొండలలో శనివారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఎన్‌కౌంటర్ జరుగుతోంది.

# నేనే నెంబర్ వన్

## టాప్ 100 పవర్ ఫుల్ జాబితాలో చంద్రబాబు, రేవంత్



జయభేరి, హైదరాబాద్, మార్చి 29:

100 మంది అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు చోటు దక్కించుకున్నారు. జాతీయ మీడియా సంస్థలలో ఒకటైన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ శుక్రవారం నాడు వంద మంది అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితా విడుదల చేసింది. ఆ జాబితాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నెంబర్ వన్‌గా నిలిచారు. దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలవగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. టాప్ 10లో రాహుల్ గాంధీ చోటు దక్కించుకున్నారు. ఈ 100 మంది జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి ఆరుగురు వ్యక్తులు స్థానం దక్కించుకున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పవర్‌లిస్ట్ 2025లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు టాప్ 15లో చోటు దక్కించుకున్నారు. 'IE 100' జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు 14వ స్థానంలో నిలిచారు. దక్షిణాది నుంచి మెరుగైన ర్యాంక్ సాధించారు. గత ఏడాది 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఘన విజయం సాధించింది. ఆ చారిత్రక విజయం సాధించడంతో చంద్రబాబు దేశంలోని తొలి 15 మంది శక్తిమంతుల

...మిగతాది 2 లో


# ఉగాది నుంచి రేషన్



జయభేరి, హైదరాబాద్ మార్చి 29:

ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త అందించింది. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని ఇదివరకే చెప్పింది. అయితే రేషన్ కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో కనుక పేరు ఉంటే వారికి సైతం సన్నబియ్యం అందిస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ నాడు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. హుజూర్ నగర్లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుడతారని ఉత్తమ్ తెలిపారు. ఉగాది రోజున పేద, మధ్యతరగతి వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పులకు ఈ పథకం నాంది పలుకుతుందన్నారు. తెలంగాణలో రేషన్ కార్డు ఉన్నవారికి, రేషన్ కార్డు జాబితాలో పేరు ఉన్న సరే వారికి సన్న బియ్యం అందిస్తామని ప్రకటించారు.రాష్ట్రంలో 85% జనాభాకు సన్న బియ్యం ఇస్తామన్నారు. అయితే వారు రేషన్ బియ్యాన్ని ఇంట్లో

...మిగతాది 2 లో












## మారని మధ్యతరగతి స్థితిగతులు

2 లో

# తెలంగాణ భవన్ పైనే రేవంత్ ఫోకస్

- రీట్వీట్ చేసినా అక్రమ కేసులు పెడుతున్నారు- ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్



జయభేరి, హైదరాబాద్, మార్చి 29:

తెలంగాణలో రాక్షస పాలన నడుస్తోందని, హోం మంత్రి కూడా ముఖ్యమంత్రే అని బీఆర్ఎస్ నేత ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ అన్నారు. రీ ట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నారు, ఐటీ యాక్ట్ కు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ లు నమోదు అవుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ రేవంత్ ధ్వంసం చేస్తున్నారు. ప్రజల హక్కులను

...మిగతాది 2 లో

# టీడీపీ ఆవిర్భావమే ఒక సంచలనం

జయభేరి, విజయవాడ, మార్చి 29:

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు' టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీగా పేర్కొన్నారు. 'అన్న' నందమూరి తారకరామారావు ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం అన్నారు. పీకపై కత్తిపెట్టినా

...మిగతాది 2 లో



## మహిళల జీవితాల్లో 'షీరో' వెలుగులు

4 లో

మొదటిపేజీ తరువాయి

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య చోటుచేసుకున్న ఎదురుకాల్పులలో 20మంది మావోయిస్టులు మృతిచెందారని సమాచారం. . ఉదయం నుండి ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లలో ఒకేరోజు 30 మంది మావోయిస్టులు మృతిచెందారు. గోగుండ కొండపై మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రత బలగాలు సుక్మా జిల్లాను జల్లెడ పడుతున్నాయి. పలుచోట్ల పోలీసులు, భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడడంతో భద్రతా బలగాలతో కాల్పులు చోటుచేసుకున్నాయి అని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చావన్ వెల్లడించారు. సుక్మా, దంతేవాడ జిల్లా సరిహద్దులోని ఉప్పంపల్లి కేర్లపాల్ అటవీ ప్రాంతం ఏరియాలో భారీ ఎన్కౌంటర్ జరిగిందని తెలిపారు. బస్తర్ ఐజి పి సుందర్ రాజ్ ఏఎన్ఐ తో మాట్లాడుతూ 16మంది నక్సలైట్ల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నాం అని తెలిపారు. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లకు గాయాలు కాగా వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్ కౌంటర్ జరిగిన చోట పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు, తుపాకులు, ఇతర ఆయుధ సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఛత్తీస్ గఢ్‌లోని దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కోసం భద్రతా దళాలు వెళ్లాయి. యాంటీ మావోయిస్టు ఆపరేషన్ సమయంలో భాగంగా మార్చి 25న భద్రతా బలగాలకు మాయివోస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఉదయం 8 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారని పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో ఐదుగురు నక్సలైట్ల మృతదేహాలతో పాటు భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు

## ఉగాది నుంచి రేషన్

వినియోగించడం లేదని, దొడ్డు బియ్యాన్ని కొందరు బ్లాక్లో అమ్ముతున్నారని ప్రభుత్వం గుర్తించింది. దాంతో సన్న బియ్యం పంపిణీ చేసి వారికి ప్రయోజనం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సన్న బియ్యంతో పాటు త్వరలోనే పప్పులు, నూనెలు లాంటి సరుకులను రేషన్ దుకాణాలలో అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి రేషన్ బియ్యంపై ప్రతి ఏడాది 10,665 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించనుంది. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులకు ఇదివరకే ఆదేశాలు జారీ చేశారు. పలు దఫాలుగా రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంది ప్రభుత్వం. వాటిని పరిశీలించాక, అర్హుల జాబితా రూపొందించి కార్డుల జారీ మొదలుపెట్టింది. ఈ ఏడాది జనవరి 26న పైలట్ ప్రాజెక్టుగా కొంత మంది లబ్ధిదారులకు కొత్తరేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామ సభలు నిర్వహించి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. గతంలో దరఖాస్తు చేసినవారు, ప్రజాపాలన కార్యక్రమంలో అప్లై చేసిన వారు సైతం గ్రామ సభలలో మరోసారి దరఖాస్తు చేయడంతో ఒకటే దరఖాస్తులను పదే పదే పరిశీలించడంతో కొత్త కార్డుల జారీలో జాప్యం జరిగిందని మంత్రులు చెబుతున్నారు. రేషన్ కార్డులకు సంబంధించి మరిన్ని వివరాలకు అధికారిక వెబ్ సైట్ లో చెక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియలో జాప్యం జరిగిందని మంత్రులు చెబుతున్నారు. ఎమ్మెల్సీ కోడ్ లేని ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ లో అయినా కొత్తరేషన్ కార్డులు జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినా కార్యరూపం దాల్చలేదు.

## నేనే నెంబర్ వన్

జాబితాలో అవకాశం దక్కించుకున్నారు. మరోవైపు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి సైతం చంద్రబాబు మద్దతు ఎంతో అవసరం. అటు ఏపీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు, ఇటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించడంతో టీడీపీ అధినేతకు కీలక స్థానం వరించింది.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అత్యంత శక్తిమంతమైన వ్యక్తిగా నిలిచారు. దేశంలో 100 మంది శక్తిమంతుల జాబితాలో రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024లో ఈ జాబితాలో 39 స్థానంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకడం విశేషం. పాలనలో తెలంగాణ రాష్ట్రంలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, ఇండియా కూటమిలో కీలకపాత్ర పోషిస్తుండటంతో రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే పవర్ ఫుల్ లీడర్లలో ఒకరిగా నిలిచారు. మంత్రిగా చేసిన అనుభవం లేకుండానే ముఖ్యమంత్రి అయి తెలంగాణలో కీలకనేతగా మారిన రేవంత్ రెడ్డి, దేశంలోనే అత్యంత ప్రభావం చూపగల స్థాయికి చేరుకున్నారు. ఈ పవర్ ఫుల్ పర్సన్ జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు కంటే జాబితాలో ముందున్న ఇద్దరు సీఎంలు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్. దక్షిణ భారత సీఎంలలో చంద్రబాబు చాలా ముందున్నారు. దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయి. ఈ ఆందోళనకు నాయకత్వం వహించే ప్రయత్నం మొదలుపెట్టిన డీఎంకే అధినేత, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ 23వ స్థానంలో ఉన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఈ జాబితాలో 20వ స్థానం దక్కించుకున్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 73వ స్థానంలో నిలిచారు. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి, కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా మారారు. హైదరాబాద్ ఎంపీ, AIMIM అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ జాబితాలో 89వ స్థానంలో నిలిచారు.

## తెలంగాణ భవన్ పైనే రేవంత్ ఫోకస్

కాపాడాల్సిన సీఎం హరిస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఆధారాలతో సహా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసింది. అసెంబ్లీ లోపలా బయటా గణాంకాలతో సహా రేవంత్ రెడ్డి తీరును బీఆర్ఎస్ ఎండగట్టింది. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పోరాడటాన్ని రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని రేవంత్ రెడ్డి టార్గెట్ చేసుకున్నారు. మార్చి 15 ,16 తేదీల్లో పదిహేను కేసులు పెట్టారు. 2023 లో కేసీఆర్ హయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పడింది. సైబర్ నేరగాళ్ళ నుంచి ప్రజలను కాపాడాలన్న మంచి ఉద్దేశంతో ఆ బ్యూరో పెట్టారు. కానీ రేవంత్ రెడ్డి హోం మంత్రిగా ఆ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను దుర్వినియోగం చేస్తున్నారు. డిజిటల్ మోసాల నుంచి ప్రజలను రక్షించాల్సిన ఆ బ్యూరో ను కేవలం బీఆర్ఎస్ సోషల్ మీడియా పై ప్రయోగిస్తున్నారు. కొందరు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు రేవంత్ రెడ్డి తొత్తులుగా పనిచేస్తూ కాపీ పేస్ట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేస్తున్నారు. సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్ పైనే ఫోకస్ చేశారు. గాంధీ భవన్, బీజేపీ ఆఫీసులు సైబర్ పెట్రోలింగ్ లో లేవు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్ పై దారుణమైన పోస్టులు పెడితే చర్యలు లేవు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెట్టినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? గౌతమ్ ,దిలీప్ కొణతం, క్రిశాంక్ సోషల్ మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండకపోయినా కేసులు నమోదు చేస్తున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు. కానీ తెలంగాణ సీఎం రాజ్యాంగం ఉల్లంఘిస్తున్నా పట్టించుకోవడం లేదు. బాధితుడు, ఇన్వెస్టిగేటర్, జడ్జి అన్ని పాత్రలు సీఎం రేవంత్ రెడ్డి పోషిస్తున్నారు జైల్లో తనను ఘోరంగా చూశారని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నారు. జైల్లో తనను బాగా చూసుకున్నారని ఓ ఛానల్ అధినేతకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వయంగా రేవంత్ చెప్పారు. సైబర్ పెట్రోలింగ్ జరగాల్సింది సెక్రటేరియట్ లో కానీ రేవంత్ సోదరులు చెబితే కానీ సచివాలయంలో ఫైళ్లు కదలడం లేదు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు పెట్టారు. వారు ఏం తప్పు చేశారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి రాష్ట్రం లో నేరాలు చేస్తున్నాయి. వాటి మీద కేసులు పెట్టండి. మేం ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదు. పోలీసు అధికారులు రేవంత్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదు. మేం అధికారంలోకి వచ్చాక నిజాయతీ గల అధికారులను గుర్తించి ప్రోత్సహిస్తాం. మాకు ఏ ఫేవర్ అవసరం లేదు. హరీష్ రావు ను పెట్రోల్ పోసి చంపుతామన్న కాంగ్రెస్ నేతపై పోలీసులు కేసు పెట్టలేదు. గాంధీ భవన్ లో కేసుల స్క్రిప్ట్ తయారు చేస్తే.. యధాతథంగా ఎఫ్ఐఆర్ లుగా కేసులు నమోదు చేస్తున్నారు. కొడంగల్ కు చెందిన ఓ అధికారిని గొర్రెల స్కాంలో 52రోజులు అకారణంగా జైల్లో పెట్టారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటికైనా భాద్యతగా పని చేయాలి. తప్పు చేస్తున్న పోలీసులకు వారి కుటుంబ సభ్యులు కౌన్సెలింగ్ చేయాలని' సూచించారు.

# మారని మధ్యతరగతి స్థితిగతులు

**ఎక్కడ చూసినా ఉరుకులు పరుగులు. కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు...పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ, హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ, మానసిక రుగ్మతలకు గురవుతున్న మధ్యతరగతి జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం అతిశయోక్తి మాత్రమే కాగలదు.**




**పెరిగిన కాలుష్యం మనం పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నది. మనం భుజించే ఆహారం రసాయనాలతో నిండి ఉంటున్నది. ఒకవైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది.**

విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి. మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలితి, అసంతృప్తి కనిపిస్తున్నాయి. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మార్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగక మానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి, ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం. తాము ఊహించిన విషయాలు, ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశం పై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావడం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా సైన్స్ అని చెప్పవచ్చు. ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. అయితే మానవజాతికున్న మేధస్సు మిగిలిన జీవరాశులకు లేకపోవడం వల్ల సమస్త ప్రాణులను, సకల సృష్టిని శాసించగల స్థితికి మానవుడు చేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడు కావడం వల్ల ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులకు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సంఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదం చేసాయి. ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్తంభించిపోయింది. మానవ విజ్ఞానం వల్ల ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది. మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వల్ల కోట్లాది మంది ప్రజలు మృత్యువాత పడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగా అభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటిసారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి. ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యం ఒకశాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99 శాతం జీవరాశులను శాసించడం, కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశుల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠ గా చెప్పవచ్చు. మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వల్ల అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. అనేక రంగాల్లో మానవ మేధస్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. పంచ భూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జయించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి ఏజ్ రివర్సింగ్ పేరిట పరిశోధనలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి. ఒకవైపు సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉండడానికి గూడు, తాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసిపోతున్నాయి. విద్య, వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీ పడలేక దైన్యంగా, భారంగా జీవితాలను నెట్టుకొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన, అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నది. మనం భుజించే ఆహారం రసాయనాలతో నిండి ఉంటున్నది. ఒకవైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏదిఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు.

మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రసాయనాలకు ప్రత్యామ్నాయంగా కాలుష్యానికి తావులేని ఆవిష్కరణలు జరగాలి. ప్రజలకు ఆరోగ్య వంతమైన జీవన విధానం అందించడంలో శాస్త్ర వేత్తలు కృషిచేయాలి. నూతన పరిశోధనల వల్ల ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి. మానవాళికి ఇబ్బంది లేని పరిశోధనలకు ప్రాధాన్యత నివ్వాలి కాలక్రమంలో జరిగిన అనేక మార్పుల వల్ల మానవుడు నేడు ఆధునిక యుగానికి ఆవిష్కర్తగా మారాడు. ఎన్నో సంఘటనలు, ఎన్నో ఆలోచనలు, ఎన్నో పరిశోధనల ఫలితంగా మనిషి ఎంతగా ఎదిగినా ఏదో సాధించాలనే తపనతో నిరంతరం తపించడం అతని నైజం. అయితే మానవ ఎదుగుదలకు సంస్కారాన్ని, వివేకాన్ని, విలువలను జోడించాలి. అలాగే అవినీతి, విపరీతమైన ఆర్థిక అంతరాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయి. ఈ ప్రపంచంలో కొందరు అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతుంటే, మరికొంతమంది జీవితాలు నిరంతరం ఆవేదనాభరితంగా ఉంటున్నాయి. సాంకేతిక విప్లవం తెచ్చిన మార్పులతో వీరి జీవితాలు మారతాయా? ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఆలోచించాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే వారి ఆర్థిక స్థితిగతులను మార్చాలి. ఆర్థిక పరిపుష్టితో విజ్ఞాన శాస్త్ర ఫలితాలను సులభంగా అందుకోవచ్చు. జనజీవితాలకు ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేకుండా ప్రపంచంలో ఎంత గా శాస్త్ర విజ్ఞానం పెరిగినా, ఎన్ని ఆవిష్కరణలు జనబాహుళ్యాన్ని ముంచెత్తినా ప్రయోజనం శూన్యం. ప్రపంచ దేశాలన్నీ ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, దానిని అందుకునే అవకాశం అందరికీ లేకపోవడం, సైన్స్ ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చినా, సైన్స్ ఆవిష్కరణలను అందుకోలేని ప్రజల ఆర్థిక పరిస్థితులపై దృష్టిసారించాలి. గగనాన్ని తాకిన విజ్ఞానం ఆర్థిక అంతరాలను అధిగమించాలి. కొందరు ఆకలితో, కొందరు అజీర్తితో... కొందరు ఆకాశహర్మ్యాల్లో, మరికొందరు పూరిపాకల్లో నివసిస్తున్నారు. పూట గడవక కొందరు, తరతరాలకు తరగని సంపదతో ఇంకొందరు ఈ ప్రపంచం లో అంతులేని ఆర్థిక అంతరాలతో జీవిస్తున్నంత కాలం మన ఆలోచనలు గగన సీమలో ఉన్నా, వాస్తవం మాత్రం పూరిగుడిసెలో, పేదరికంలో, కటికనేలపై నిద్రించక తప్పదు. సాంకేతిక ఫలాలు అందరికీ అందాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకునే స్థాయిలో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలి. భూతలంపై మానవాళి ప్రశాంతంగా జీవించే పరిస్థితులు ఏర్పడాలి.

## టీడీపీ ఆవిర్భావమే..

'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు.

**తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా..**

తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా! దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారు.

**పార్టీ సభ్యత్వాలతో రికార్డు**

ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. కోటికి పైగా సభ్యత్వాలతో రికార్డును సృష్టించి... తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ... చారిత్రాత్మక దినమైన నేడు... ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నాను. జై తెలుగుదేశం... జోహార్ ఎన్టీఆర్! అని ఏపీ సీఎం చంద్రబాబు టీడీపీ శ్రేణులకు చంద్రబాబు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం. ప్రగతి ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను_ _ _ తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం అని, ప్రగతి ప్రజా సంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం అని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు.. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించారని గుర్తు చేసుకున్నారు.. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు.. నేడు స్వర్ణాంధ్ర సాకారానికి కృషిచేస్తున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు అందరికీ నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

**కార్యకర్తలకు రుణపడి ఉంటాం**

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజానికానికి, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. వివిధ వర్గాల ప్రజలు రకరకాల పండుగలు జరుపుకుంటారు. కానీ అన్నివర్గాల వారు జరుపుకునే పండుగ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం అని పేర్కొన్నారు.

60 వేల మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. 43 ఏళ్ల ప్రయాణంలో తెలుగుదేశం పార్టీ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం, కార్యకర్తలకు జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమేనని చంద్రబాబు అన్నారు.

**కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..**

తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. నాలుగు దశాబ్దాలుగా పార్టీతో నడుస్తున్న నాయకులు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఏ పార్టీకి లేనటువంటి సిద్ధాంతాలతో మనం ముందుకెళ్తున్నాం. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుజాతిని అన్ని విధాలా ముందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే విధంగా పని చేస్తున్నాం. తెలుగుదేశం పార్టీ ప్రజల కష్టాల నుంచి ఆవిర్భవించింది. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు. నేను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిచాను. రోజురోజుకూ టీడీపీ బలోపేతమవడానికి కార్యకర్తలే కారణం. పసుపు జెండా అంటేనే ఒక స్ఫూర్తి. టీడీపీ ఆవిర్భావం ముందు, ఆ తర్వాత అన్న విధంగా తెలుగుజాతిని చూడాలి. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2లకే కిలో బియ్యం, పెన్షన్, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆరే.

తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడంతో పాటు మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆస్తిలో వాటా హక్కు కల్పించింది టీడీపీ. టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటేలా కారణం. 2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరింపులు, అరెస్టులు వంటి చర్యలతో భయోత్పాతం సృష్టించిన కార్యకర్తలు జెండా వదల్లేదు.

గొంతుపై కత్తిపెట్టి చంపుతామన్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారంటే...అలాంటి కార్యకర్తలు ఉండటం పార్టీకే గర్వకారణం.

43 ఏళ్ల చరిత్రలో ఎంతో మంది నాయకులను పోగొట్టుకున్నాం. పరిటాల రవి, ఎర్రన్నాయుడు, లాల్ జాన్ బాషా, బాలయోగి, కోడెల శివప్రసాద్ లాంటి గొప్ప నాయకులను కోల్పోయాం.

ఈసారి కడపలో మహానాడు, చంద్రబాబు ప్రకటన

త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏం చేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు.

ఈసారి మహానాడును కడపలో నిర్వహించబోతున్నాం.

పేదలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ ఎప్పుడూ అంటుండేవారు. ఆ ఆశయ సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం. కోటి సభ్యత్వాలు అనేది అసాధారణ రికార్డ్. పార్టీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం.

కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు.. వారికి జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా. కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష. తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమే అన్నారు.

# వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

✍ జయభేరి, గజ్వేల్, మార్చి 29 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద శనివారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు దోమకొండ సురేందర్, సతీష్, కుటుంబ సభ్యుల సౌజన్యంతో దాదాపు 300 మందికి అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించి పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ శ్రీనివాస హాస్పిటల్ డాక్టర్ మంజుల, శ్రీధర్ హాజరయ్యారు అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరికీ ముందుగా ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నదానం మహాదానమని అమావాస్య నాడు అన్నదానం చేస్తే పిత్రుదేవతలకు శాంతి కలుగుతుందని అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గజ్వేల్ లో ప్రారంభించిన అమావాస్య అన్నదానం కార్యక్రమాన్ని చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అమావాస్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 5 సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అందరికీ ముందుగా ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రోజు కీర్తిశేషులు దోమకొండ రమణయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు,కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు





## మేడిపల్లి పిఎస్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

✍ జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పిఎస్ పరిధిలో నివసించే నర్మద లక్ష్మి ఆమె భర్త రతన్ దీప్ వారి పిల్లలతో గత మూడు నెలల నుంచి చెంగిచెర్ల లో నివసిస్తున్నారు. రతన్ దీప్ ప్రస్తుతం మహబూబ్ నగర్ లోని కస్టమ్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నాడు ఇతను మత కొంతకాలంగా మద్యానికి బానిసై ఇంట్లో వాళ్ళని సరిగా పట్టించుకోకుండా డ్యూటీ కి కూడా సరిగ్గా వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. తేదీ 28 ఉదయం 07.30 గంటలకు తన భార్య అయినా నర్మదకు తను రాతిరి తన యొక్క స్కూటీని వైన్ షాప్ దగ్గర మర్చిపోయిన అని చెప్పి అది తీసుకొస్తానని ఇంటి నుండి వెళ్లడం జరిగింది. కానీ తిరిగి రాలేదు. ఇట్టి విషయంలో నర్మద మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కేసు నమోదు చేసుకొని విచారణ జరపడం జరుగుతుంది. మిస్సింగ్ వ్యక్తి వివరాలు రతన్ దీప్ (42), తెలుపు రంగు, ఎత్తు 5.7 ft.

## ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి



✍ జయభేరి, గజ్వేల్, మార్చి 29 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ ముందుగా గజ్వేల్ నియోజకవర్గం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రదమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

✍ జయభేరి, ఉప్పల్ :



ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పక్కన ఏక్ మినార్ మజీద్ లో ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి. పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఏక్ మినార్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మైనారిటీ సోదరులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు హబీబ్ జాఫర్ బీన్ హస్సన్, మఖ్దుం, సాబీర్ అస్లాం, మునీర్, టీపీసీసీ ప్రతినిది తౌఫిక్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, భాస్కర్, సతీష్ గౌడ్, మీటు గౌడ్, నాగరాజ్, సచిన్, చింటూ, మీటు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి హై స్కూల్ లో ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలు

విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆటలు,నృత్యాలు చేస్తూ సందడి చేశారు

✍ జయభేరి, వర్గల్, మార్చి 29 :



వర్గల్ స్థానిక విశ్వ భారతి హై స్కూల్ లో ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు పండుగల విశిష్టతను నేటి తరం విద్యార్థులకు తెలియజేసే క్రమంలో నేటి ఆధునిక జీవనశైలిలో పెద్దల నుండి మొదలుకొని పిల్లల వరకు ప్రతి ఒక్కరూ సాంకేతికత (సెల్ ఫోన్,టీ.వి) మోజులో పడి ఆ నాటి ఆట పాటలను మరిచిపోతున్నారు. కావున పాత ఆట, పాటలను నేటి తరానికి తెలియజేయడం కోసం, తల్లిదండ్రులకు ఆటవిడుపుగా కొన్ని పాత ఆటలను నిర్వహించాము అని అన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చినా ,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడుతూ...నృత్యాలు చేస్తూ సందడిగా గడిపి పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పరకాలను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా

- రేవూరి ప్రకాశ్ రెడ్డి

✍ జయభేరి, పరకాల, మార్చి 29:



శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని సుందరీ కరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు. ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థానిక నిరుద్యోగ యువత వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.

అలాగే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంకు సుందరీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రనకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా , ప్లేస్మెంట్స్, ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ నవీన్ రెడ్డి, హనుమకొండ ఇండస్ట్రీస్ జీఎం నవీన్, ఆర్డీవో నారాయణ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

✍ జయభేరి, మహబూబ్ నగర్ ;

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేగింది. MBBS మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సీనియర్లు ర్యాగింగ్ చేసినట్లుగా తెలుస్తోంది. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక ఈ నెల 26న స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థి కంప్లైంట్ చేశాడు. అతని ఫిర్యాదు వల్లే ఆలస్యంగానైనా ఈ విషయం బయటకు వచ్చింది.ర్యాగింగ్ పేరుతో సీనియర్లు తనను హింసించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ముగ్గురు సీనియర్లు తనను బెల్ట్‌తో కొట్టారని, తన ఫోన్ లాగేసుకున్నారని బాధితుడు వాపోయాడు. ఫోన్‌లో ఉన్న ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకొని బ్లాక్‌మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. ర్యాగింగ్ చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా మళ్లీ ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు విద్యార్థులకు కౌన్సెలింగ్ కూడా ఇస్తామని అన్నారు. మరోవైపు కాలేజీ యాజమాన్యం కూడా ఈ ఘటనపై స్పందించింది. కాలేజీలో ర్యాగింగ్ జరిగిన విషయం తనకు తెలియదని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇకపై కాలేజీలో ర్యాగింగ్ అనే పేరు కూడా వినిపించకుండా చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన అవసరం లేదన్నారు.



## రంజాన్ పండుగ ఏర్పాట్లు పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

✍ జయభేరి, కాప్రా :

రంజాన్ పండుగ ఏర్పాట్లు గురించి కాప్రా ఈద్గా వద్ద ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అలాగే జిహెచ్ఎంసీ సంబందిత ఆధికారులు జలమండలి, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో వేంటనే మాట్లాడి రంజాన్ పండుగా ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చేయలని, సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, ముస్లిం మతపెద్దలు, ఉప్పల్ నియొజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ MK బద్రుద్దీన్, BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

- పవిత్ర రంజాన్ పండుగ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి
- ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



✍ జయభేరి, ఉప్పల్ :

రంజాన్ పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ఇమాం, మోజాం లకు బట్టల పంపిణీ చేశారు.ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం సోదరులు ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సమేతంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని కోరుకుంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్. ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ BRS పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

✍ జయభేరి, ఉప్పల్

## వంజరీ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ జయభేరి, ఉప్పల్ :

వంజరి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గం ఉప్పల్ బాగాయత్ లోవంజరి కుల ఆత్మగౌరవ భవనం నిర్మానానికి నిధులు కేటాయించాలని బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి అమరేందర్ సలహాదారులు ముత్తయ్య, సురేందర్ ఆంజనేయులు ప్రచార కార్యదర్శి ప్రవీణ్ నాయకులు జై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడలో రేషన్ బియ్యం పట్టివేత

✍ జయభేరి, ఆదిలాబాద్:

ఇచ్చోడ మండల కేంద్రంలో 300 క్వింటాళ్ల అనుమానస్పద బియ్యన్ని పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి లారిలో తరలిస్తుండగా ఇచ్చోడ వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్నందున పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యం రేషన్ బియ్యమా కాద అనేది తేల్చాల్సి ఉందని పోలీసులు అంటున్నారు. వారం రోజుల వ్యవధిలో రెండో లారీను పట్టుకున్నారు. గతంలో పట్టుకున్న 300 క్వింటాల్ల బియ్యం అక్రమ రేషన్ బియ్యంగా తేల్చి కేసు నమోదు చేసారు. పట్టుకున్న వారం లోపే మరోసారి బియ్యం రవాణాకు యత్నించడం పై రేషన్ బియ్యం మాఫియా పై అనుమానాలు వున్నాయి.



## డివిజన్ అభివృద్ధియే ప్రధాన లక్ష్యం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ లోని బ్లడ్ బ్యాంక్ కాలనీ లో ప్రస్తుతం ఉన్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ కాలనిలో పూర్తి స్థాయిలో లేకపోవడంతో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ ఎక్స టెన్షన్ కొరకు నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, సంబంధిత సిబ్బందితో కలిసి పైప్ లైన్ నిర్మాణం కోసం లెవెల్స్ పరిశీలించడం జరిగింది, అదే విధంగా కాలనీలోని పలు వీధుల్లో మంచి నీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడం తో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని, కాలనీ సభ్యులు సమస్యను కార్పొరే టర్ గారికి వివరించడంతో వారు వెంటనే సంబంధిత జలమండలి సిబ్బందితో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు కొరకు ఎస్టిమేషన్స్ రూపొందించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గాలయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ నాయుడు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులలో నాణ్యత పాటించాలి



**జయభేరి, ఎల్బీనగర్ :**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయి గార్డెన్స్ కాలనీలో 14,00,000 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన రోడ్లు పనులను కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఇంజనీరింగ్ విభాగం డిఈ దామోదర్ రావుతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డు పనులలో నాణ్యత పాటించాల ని వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని, ఒకటొకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం దేవి రాజ్ కుమార్, కాలనీ అధ్యక్షులు డాక్టర్ గన్నా, మహిళ నాయకురాలు భ్రమరాంబ, కాలనీ సభ్యులు ఓం ప్రకాష్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఇబ్బందిగా ఉన్న కరెంట్ స్తంభాలను పక్కకు తొలగించాలి



**జయభేరి, ఇబ్రహీంపట్నం :**

అనాజ్ పూర్ గ్రామం యాదవ సంఘం కుటుంబసభ్యులు శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం MLA మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనాజ్ పూర్ గ్రామం లోని ఇందిరాసాగర్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లన్న గుడి ముందు ఉన్న ఇబ్బందిగా ఉన్న కరెంట్ స్తంభాలను పక్కకు తొలగించాలని... అదేవిధంగా నిర్మాణంలో ఉన్న యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కి నిధులు ఇవ్వాలని యాదవ సంఘం ప్రతినిధులు MLA దృష్టికి తేవడం జరిగింది. MLA మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత విద్యుత్ డీఈ నరేష్ తో ఫోన్ లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. అలాగే కమ్యూనిటీ హాల్ కి 5 లక్షలు నిధులు వెంటనే మంజూరు చేయాలని డీఈ అబ్బాస్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అనాజ్ పూర్ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రజితపరమేశ్వర్ రెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ డివిజన్ లోని శేషసాయినగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. శనివారం శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం, ఏ శ్రీనివాస్ రెడ్డి, పవన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులను రజితపరమేశ్వర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎం మోహన్ రెడ్డి, నరసయ్య, భీమ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, విప్లవ్ రెడ్డి, ప్రశాంత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, యాదవ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు, హనుమంత్, రఘు, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవితాల్లో 'షీరో' వెలుగులు

**ప్రతి మగాడి విజయం వెనుక ఓ మహిళ ఉంటుందంటారు. మరి ఓ మహిళ విజయం వెనుక మరో మహిళ ఎందుకు ఉండకూడదనుకుంది హైదరాబాద్‌కు చెందిన సువర్ణదేవి పాకలపాటి. అనుకున్నదే తడవుగా చక్కటి ఆలోచనకు శ్రీకారం చుట్టింది. అభిరుచినే ఆదాయంగా మార్చి మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. షీరో అనే ఫుడ్ స్టార్టప్ స్టార్ట్ చేసి మహిళలు ఇంటిపట్టునే ఉంటూ సంపాదించుకునేలా చేస్తోందీమే. అసలు షీరో ఏం చేస్తుంది? మహిళలకు ఎలా ఆదాయ వనరుగా మారిందో తెలుసుకుందాం..**

.....బాలు జాజాల

**జయభేరి, హైదరాబాద్ :**

ఉదయం 6.30 గంటలకు.. హైదరాబాద్.. మెహిదీ పట్నం.. మెయిన్ రోడ్డు.. ప్రధాన రహదారి పక్కన ఓ బిల్డింగ్.. అందులోకి అడుగుపెట్టగానే ప్రశాంతమైన వాతావరణంతోపాటు నోరూరించే రుచుల సువాసనలు నోట్లో నీళ్లురేలా చేస్తాయి. అచ్చమైన చీరకట్టులో యాప్రాన్ ధరించి విభిన్న వంటలను తయారుచేస్తుంటారు మహిళలు. గ్రామీణ రుచులను మొదలుకొని... లేటెస్ట్ రెసిపీలు అక్కడ తయారవుతుంటాయి. వంట దినుసులు సమకూర్చుకోవడం, విభిన్న రుచులను తయారుచేయడం, వాటిని మార్కెటింగ్ చేయడం అంతా మహిళలే చూసుకుంటారు. అయితే హైదరాబాద్ లాంటి మహనగరంలో ఎంతోమంది మహిళలు ఇంటిపట్టునే ఉంటున్నారు. ఏదైనా పని దొరికితే చేయాలనే ఉత్సాహం ఉన్నా.. సరైన ప్రోత్సహం లేక ఇంటికే పరిమితమైపోతున్నారు. అందుకే ఇలాంటి వారి కోసం సువర్ణదేవి 'షీరో' ఫుడ్ యాప్ అనే స్టార్టర్ చేసింది. మహిళలు తమ ఇంటిలోనే నచ్చిన వంటను తయారుచేసి.. యాప్ లో అందుకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తే.. నిమిషాల్లో ఆ వంట కస్టమర్లకు చేరుతుంది. ప్రస్తుతం వందలాది మహిళలు పార్ట్ టైమ్ డ్యూటిగా వంటలను తయారుచేస్తూ నెలకు రూ.15 వేల నుంచి 20 వరకు సంపాదిస్తున్నారు.





### ఆన్ లైన్ లో అదిరిపోయే రుచులు

"కరోనా తర్వాత ఎంతోమంది రోడ్డున పడ్డారు. చాలామంది ఆకలితో అలమటించారు. అంతేకాదు.. వంద రూపాయలు పెట్టినా క్వాలిటీ ఫుడ్ తినలేని పరిస్థితి. అలాగే వంట చేయడంలో ఒక్కో మహిళది.. ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. మంచి అభిరుచి ఉన్నా నాలుగు రూపాయలు సంపాదించుకోలేని పరిస్థితి. అందుకే ఇవన్నీ నన్ను ఫుడ్ యాప్ స్టార్ట్ చేసేలా చేసింది. అందుకే షీరోను స్టార్ట్ చేశాం. ఇది ప్రస్తుతం చెన్నైలో బాగా పనిచేస్తోంది. మేం హైదరాబాద్ లో కరోనా ప్యాండమిక్ తర్వాత స్టార్ట్ చేశాం. పట్టణ, లేదా గ్రామీణ మహిళలు ఏదైనా వంట చేసి.. అందుకు సంబంధించిన వివరాలు యాప్ లో నమోదు చేస్తే.. జొమాటో, స్విగ్గీ మాదిరిగా కస్టమర్ కు ఫుడ్ చేరుతుంది. ఇందుకోసం మేం మార్కెటింగ్ కూడా నియమించుకున్నాం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది మహిళలు ఇంటిపట్టునే ఉంటూ కనీసం 15000 వేల వరకు సంపాదిస్తున్నారు.

### డ్వాక్రా సంఘాలతో.. లింకప్

"షీరో ఫుడ్ యాప్ ను ఎంతోమంది మహిళలను దగ్గర చేసేందుకు డ్వాక్రా సంఘాలతో లింకప్ అయ్యాం. గవర్నమెంట్ ప్రతినిధులు మా ఆలోచన బాగుందనారు. అందుకే షిరోను పట్టణాలు నుంచి పల్లె వరకు విస్తరింపజేయాలనుకుంటున్నా.. ఇండియాలో 10 లక్షల మందికి, తెలుగు రాష్ట్రాల్లో లక్ష మందికి ఉపాధి కల్పించేలా టార్గెట్ గా పెట్టుకున్నాం. ఇందుకోసం మా టీం మహోద్యమంలా పనిచేస్తోంది.



### ప్రతి ఏడాది అవార్డులు

"మా షీరో ఫుడ్ యాప్ సాయంతో కొంతమంది మహిళలు ఫుల్ టైమ్ గా విధులు నిర్వహిస్తున్నారు. వారంతా రూ.25 వేల నుంచి లక్ష వరకు సంపాదిస్తున్నారు కూడా. అలాగే కొంతమంది గ్రూపుగా ఏర్పడితే వాళ్ల కోసం రెస్టారెంట్ నిర్వహించేలా ఫ్రాంచైజీ కూడా అందిస్తున్నాం. ఇందుకోసం మేమే స్వయంగా ట్రైనింగ్ ఇచ్చి మార్కెటింగ్ స్కిల్ నేర్పిస్తాం. ఏ మహిళ అయితే కస్టమర్ల అభిమానం చూరగొంటుందో.. అలాంటివాళ్ల గుర్తించి ప్రతి ఏడాది అవార్డులు ఇచ్చి సత్కరిస్తాం. ఈ కార్యక్రమంలో సినిమా ఈవెంట్ కు ఏమాత్రం తీసిపోదు. చాలామందికి ఇదేదో కమర్షియల్ గా అనిపించవచ్చు.. కానీ షీరో ద్వారా ఎంతోమంది మహిళలు ఆర్థికంగా స్థిరపడుతున్నారనేది ముమ్మాటికీ నిజం. ఆసక్తి గల మహిళలు 6309527444 ఈ నంబర్ కాల్ చేస్తే అవగాహన కల్పిస్తాం" అని చెప్పింది సువర్ణదేవి పాకలపాటి.

## ఉగాది విశిష్టతను వివరించిన అధ్యాపక బృందం

- సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ఘనంగా ఉగాది సంబరాలు
- తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా సాగిన వేడుకలు

**జయభేరి, మార్చి 29:**



తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో తెలుగు నూతన సంవత్సరం అయిన ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, మరియు పాఠశాల సిబ్బంది ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పాఠశాల ఆవరణలో పండగ సంప్రదాయం ఉట్టి పడగా, వేడుకలు ఆనందోత్సాహభరితంగా సాగాయి. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి రెడ్డి హాజరై ఉగాది పర్వదిన విశిష్టతను వివరించారు. కొత్త సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానించేందుకు, సంప్రదాయాలను గౌరవించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతో ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పర్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువ చూపుతూ వాటిని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రత్యేకంగా ఉగాది పచ్చడి తయారు చేసి, ఈ పచ్చడిలోని రుచుల ద్వారా జీవితం ఇచ్చే పాఠాలను వివరించారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, పద్యాల పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు ఉగాది ప్రత్యేక ప్రసంగాల ద్వారా పండుగ ప్రాముఖ్యతను వివరించారు. కాగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను పాఠశాల ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి అభినందించగా గౌసియా విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ వేడుకలు కొత్త సంవత్సరానికి శుభారంభాన్ని అందించాయి అన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా బొచ్చు కళ్యాణ్

**జయభేరి, పరకాల, మార్చి 29:**

శనివారం హనుమకొండ జిల్లాఎస్ఎఫ్ఐ మూడో మహాసభ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ నాకు జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించబడడానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. హన్మకొండ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అదేవిధంగా హనుమకొండ జిల్లాలో విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోవటం చేస్తానని, నా పోరాటాన్ని గుర్తించి నాకు మళ్ళీ అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా కమిటీకి మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య

**జయభేరి, దేవరకొండ :**



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేవరకొండలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారు మాట్లాడారు. పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించడం, మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, జనత వస్త్రాలు, పక్కాభవనాలు అందించి పేదల గుండెల్లో తెలుగుదేశం పార్టీ నిలిచిపోయిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను అసెంబ్లీకి, పార్లమెంటుకు పంపిన ఘనత కూడా తెలుగు దేశం పార్టీదేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడా నేటి పాలకులు అమలు చేస్తున్నారంటే తెలుగుదేశం ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిన దీర్ఘకాలికంగా ఉండే విధంగా పాలన కొనసాగించారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనిపించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు కోతి అమరేందర్ రెడ్డి, గార్లపాటి కృష్ణయ్య, బొడ్డుపల్లి రామాచారి, పీ.ఏ.పల్లి మండల అధ్యక్షుడు సీత సీతారాములు యాదవ్, రాజశేఖర్, జార్పుల జగన్ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్, మరేపల్లి గిరి, అజయ్, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అందాల పోటీలను ఉప సంహరించుకోవాలి

**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్ వేదికగా జరగనున్న ప్రపంచ అందాల అందాల పోటీల నిర్వహణను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పిఓడబ్ల్యు సంధ్య డిమాండ్ చేశారు హైదరాబాద్ బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు.
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గాలికి వదిలేసి పాలన కొనసాగిస్తుందని ఆమె విమర్శించారు. మహిళా సాధికారత కోసం పోటీలు నిర్వహిస్తున్నమని చెప్పుకుంటున్న ప్రభుత్వం ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆమె కోరారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయి దీనికి కారణమైన గంజాయి బ్యాచ్లో నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని అందాల పోటీల నిర్వహణను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఆ పోటీలను అడ్డుకొని తీరుతామని సంధ్య హెచ్చరించారు.

# చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు
- మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక
- ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా
- తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**జయభేరి, కమాన్ పూర్ :**

చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. కమాన్ పూర్, మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల, జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ, 130/32 సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ వాసంతి సింగల్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి నాయకులు ముత్యాల దామోదర్ ,అంబేరి శ్రీనివాస్ పటేల్, బొల్లెపల్లి శంకర్ గౌడ్ ఆకుల ఓదెలు వడ్లకొండ శంకర్ రాచకొండ శ్రీనివాస్ బొల్లేపల్లి రాజ్ కుమార్, ఆడెపు రమేష్, జంగిలి కుమార్, మల్యాల మహేష్ లల్లు సాయిరాం పంజా అలాగే తహసిల్ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ సతీష్ జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తోపాటు గోస్కుల రజిత శ్రీనివాస్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ఎంపీ ఈటల రాజేందర్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం మునీరాబాద్ మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మునీరాబాద్ గ్రామంలో గత 40 సంవత్సరాల క్రితం నిర్మిచిన ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని కావున పేద విద్యార్థుల మంచి విద్యను అభ్యసించేందుకు పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపి ఈటల ను కోరామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు పాఠశాల అభివృద్ధి కోసం మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తీసుకుని భావన నిర్మాణానికి నిధులు కేటాయించి వచ్చే విద్యా సంవత్సరం నుండి నూతన భవనం అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, హేమ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు మణికంఠ గౌడ్ చేయూత

- వెయ్యి మందికి సరుకుల కిట్లా పంపిణీ




**జయభేరి, మేడ్చల్ :**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మున్సిపల్ 6 వ వార్డు ~~మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ వెయ్యి మందికి రంజాన్ కు సం~~బంధించిన కిట్లను పంపిణీ చేశారు. 5 కిలోల బియ్యం, చక్కెర, సేమియా, ఆయిల్, డాల్డా, కాజూర్, డ్రై ఫ్రూట్స్, కందిపప్పు, నెయ్యి, శనగపప్పులతో కూడిన కిట్టును ముస్లిం సోదరులకు అందజేశారు. గిర్మాపూర్, రాయిలాపూర్, అత్వెల్లి, కిష్టాపూర్ , పూడూరు మేడ్చల్ కు చెందిన ముస్లిం సోదరులకు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామన్న మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే పేద ముస్లిం సోదరులకు ఈ సరుకులను అందజేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ రంజాన్ ను సంతోషాల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. గతంలో కూడా మేడ్చల్ మాజీ సర్పంచ్ అయిన చిలక రాజు పేదలకు అండగా ఉండేవారిని, పండుగలు ఏవైనా పేదలకు సహాయం చేసే చిలక రాజు బాటలోనే ప్రస్తుతం ఆయన కుమారుడు మాజీ కౌన్సిలర్ రామన్న మణికంఠ గౌడ్ నడుచుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మైనారిటీ ప్రెసిడెంటు పాషా, కాంగ్రెస్ సేవాదళ్ ప్రెసిడెంట్ రఫిక్, ఇనాయిన్, అంజత్, ఆరిఫ్, ఖాన్, అష్రఫ్, అజ్మత్, రఫిక్, మోనార్క్ మరియు టీం మణికంఠ సభ్యులు పాల్గొన్నారు.



## కష్టపడి చదివాడు.. ఆర్మీ ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు

**జయభేరి, పీ ఏ పల్లి :**

ఆ కుటుంబంలో ప్రాథమిక స్థాయిలో కూడా ఎవరూ చదవలేదు. సరైన చేయూత నిచ్చే వారు లేరు. అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదువుకు ప్రాధాన్యతనిస్తూ ఆర్మీ ఉద్యోగంను సాధించిన ఘనత ఆ యువకునికి దక్కింది. పెద్దఅడిషర్లపల్లి మండలం చింతల్ తండా గ్రామానికి చెందిన రామావత్ బాల మంగి ద్వితీయ పుత్రుడుకోన మోహన్ నాయక్ శుక్రవారం విడుదల చేసిన అగ్నివీర్ ఆర్మీ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించాడు. ఉద్యోగం సాధించాలన్న ఆశయంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చదువుకు ప్రాధాన్యతనిస్తూ ఎట్టకేలకు మరో ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. ప్రభుత్వ ఉన్నత ఉద్యోగమే లక్ష్యంగా ప్రయత్నించి విజయం సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మోహన్ నాయక్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకునేవారు. తల్లి చిన్నతనంలోనే మరణించింది.. పేదరికంలో చదువుకు అడ్డం కాదు అని నిరూపించిన మోహన్ నాయక్ ని గ్రామస్తులు అభినందిస్తున్నారు నా ఉద్యోగం మా అన్నకు అంకితం చేస్తున్న అని తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారుణం

**జయభేరి, కరీంనగర్ మార్చి 29:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. కనీసం కదలడానికి కూడా సత్తువ లేని 85 ఏళ్ల వృద్ధురాలిని ఆమె కుటుంబ సభ్యులు రోడ్డు మీద వదిలేసి వెళ్లిపోయారు. వేములవాడ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాదాపు వారం రోజులుగా లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ దగ్గరే ఆ వృద్ధురాలు ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. మాట్లాడలేక, కదలలేక దిక్కు తోచని స్థితిలో వృద్ధురాలు ఉందని అవేదన వ్యక్తం చేశారు. దయనీయ స్థితిలో ఉన్న ఆమెను చూస్తే బాధాకరంగా ఉందని అంటున్నారు.వృద్ధురాలి వివరాలు తెలుసుకొని తిరిగి ఇంటికి పంపించేందుకు అక్కడి దుకాణదారలు, స్థానికులు ప్రయత్నించారు. అయినా లాభం లేకపోయింది. ఎన్ని సార్లు అడిగినా మాటలు అర్థం చేసుకోలేని స్థితిలో వృద్ధురాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎక్కడి నుంచి వచ్చిందో, తనను ఎవరు తీసుకొచ్చారో కూడా చెప్పలేకపోతోందని స్థానికులు వెల్లడించారు. ఎలా అడిగినా వివరాలు చెప్పలేని పరిస్థితిలో ఆమె ఇబ్బంది పడుతోంది.దీంతో ఆటో డ్రైవర్ సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది వృద్ధురాలికి సహాయం చేశారు. స్నానం చేయించి బట్టలు వేశారు. అనంతరం ఆహారం తినిపించారు. అయితే వయసు పైబడిపోయిన అమె ఆలనాపాలనా చూసుకోవడం ఇష్టం లేక కుటుంబసభ్యులు వదిలేసి వెళ్లి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. కని పెంచిన తల్లిపై కొంచం కూడా శ్రద్ధ చూపని కొడుకుల పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అమె కుటుంబ సభ్యులు వచ్చి తిరిగి ఇంటికి తీసుకెళ్తే బాగుంటుందని అంటున్నారు. లేదంటే వృద్ధురాలి బాగోగులు చూసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జయభేరి, చింతపల్లి :**



చింతపల్లి మండలం వెంకటంపేట(తీదేడు) గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర మాజీ కార్యదర్శి జూలూరు శ్రీధర్ అన్నారు శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వెంకటం పేట లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారు మాట్లాడారు. పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించడం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , జనత వస్త్రాలు, పక్కాభవనాలు అందించి పేదల గుండెల్లో తెలుగుదేశం పార్టీ నిలిచిపోయిందన్నారు. బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ వర్గాలను అసెంబ్లీకి , పార్లమెంటుకు పంపిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడా నేటి పాలకులు అమలు చేస్తున్నారంటే తెలుగుదేశం ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిన దీర్ఘకాలికంగా ఉండే విధంగా పాలన కొనసాగించారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాణిజ్య విభాగం రాష్ట్ర మాజీ కార్యదర్శి జూలూరు శ్రీధర్, దాసరి మల్లయ్య, వలమోని వెంకటయ్య, రెడ్డి చంద్రయ్య, నిరంజన్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బచ్పన్, ఆక్స్ఫర్డ్ స్కూల్లో వైభవంగా ఉగాది సంబరాలు

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండలోని బచ్పన్ ఆక్స్ఫర్డ్ స్కూల్లో వైభవంగా ఉగాది వేడుకలు నిర్వహించినారు మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య ఉగాది విశిష్టతను తెలియజేసినారు ఉగాది పర్వదిన విశిష్టతను గొప్పతనాన్ని ఉగాది పచ్చడి దాని రుచులు తీపి పులుపు పొగరు చేదు కారం ఉప్పు వాటి రుచులు ఏ విధంగా రకరకాలుగా ఉన్నాయో మనిషి జీవితంలో కూడా ఎన్నో ఆటుపోట్లు సుఖాలు కష్టాలు వస్తాయని వాటిని మన విజ్ఞతతో తెలిపితే అదే అధిగమిస్తూ ముందుకు సాగాలని అప్పుడే అనుకున్నది సాధిస్తారని విద్యార్థులకు తెలియజేసినారు ఈ పండుగ ప్రతి సంవత్సరం మొదటగా ప్రారంభమవుతుందని రుతువులు కాలాలు మార్పులు ఎక్కడినుండి ప్రారంభం అవుతాయని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి నిచ్చల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు అందరూ పండుగ విశిష్టతను తెలుసుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేసినారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు యాజమాన్యం తెలియజేసినారు.

## అందరి సహకారంతో శిబిరం విజయవంతమైంది

- లాల్ గడి మలక్ పేట గ్రామంలో ముగిసిన ఎన్ ఎస్ ఎస్ శిబిరం
- ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి శోభారాణి

**జయభేరి, మర్చి 30:**



లాల్ గడి మలక్ పేట గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ శిబిరం ముగిసింది. కాగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి చైర్మన్ ప్రశాంత్ రెడ్డి ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి డాక్టర్ శోభారాణి ప్రగతి మహా విద్యాలయం సిబ్బంది హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత వారం రోజులగా గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అందరి సహకారంతో ఈ శిబిరం విజయవంతంగా పూర్తి అయిందని ఇది మాకు మరచిపోలేని అనుభూతిని ఇచ్చిందని వారు వెల్లడించారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పాండు, నరేష్, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఉగాది వేడుకలు



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రంలో ఉగాది వేడుకలను పురస్కరించకుని శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్ బాదేపల్లి స్వప్న, ఆయా బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఉద్యోగుల పదవీ విరమణ



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఇద్దరు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ (ఫైనాన్స్) ఏవీకే. విశ్వనాథం, కండక్టర్ టీ.బాల్ రెడ్డిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ పదవీ విరమణ సహజమని, వారి సేవలను కొనియాడారు. వారి శేష జీవితం నిండు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఏం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్ , వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ

**జయభేరి, దేవరకొండ :**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తో శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగం నేడు సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణ మునందు ఆవిష్కరించబడును వాసవి క్లబ్ 104 A IPC లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీల సంజీవ కుమార్ REC ఆలంపల్లి పద్మ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు, అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొనగలరు ఆహ్వానించువారు. వాసవి క్లబ్ దేవరకొండ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు కోశాధికారి ఇడుకుల పుల్లయ్య వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మి కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శీల చంద్రకళ.

## బండిని పరామర్శించిన మాజీ ఎంపి వినోద్ కుమార్




**జయభేరి, హసన్ పర్తి, మార్చి 29:**

శనివారం హసన్పర్తి బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీకుమార్ తల్లి మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ చింత సదానంద, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు లంకేశ్వరపు రామచంద్ర, మాజీ వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సంపత్ రెడ్డి, మాల మహానడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి అశోక్, అంకిశ్వరపు ఎల్లిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో సంఘ అభివృద్ధి

■ ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు



**జయభేరి, కోదాడ :**

సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఎర్రవరం పి ఎస్ సి ఎస్ అధ్యక్షుడుఫ్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పి ఎస్ ఎస్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత సంవత్సరం ఆదాయ, వ్యయాలు, 2025 26 బడ్జెట్ చర్చించారు. ఈ సందర్భంగా పిఎస్ఎస్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో సంఘం లాభాల బాటలో పయనించేందుకు ప్రతి సభ్యుడు కృషి చేశారని అన్నారు. రానున్న కాలంలో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. పిఎసిఎస్ బ్యాంకులో ఉన్న లాకర్ ను సభ్యులు వినియోగించుకోవాలని, గోల్డ్ రుణాలను నిర్ణీత సమయంలో చెల్లించాలని సభ్యులకు సూచించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి మౌలాలి, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీకి నిధుల వరద

**జయభేరి, విజయవాడ, మార్చి 29:**

ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు. భారత ప్రధానిగా నరేంద్ర మోదీ. కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్నది కూటమి సర్కారు. ఇది చాలదా. ఇంకేం కావాలి. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి రేసుగుర్రంలా పరుగులు పెడుతోంది. ఆంధ్రుల రాజధాని అమరావతి నుంచి.. విశాఖపట్నం వరకు నిధుల వరద పారుతోంది. ఏపీని వెతుక్కుంటూ మరీ కేంద్ర నిధులు క్యూ కడుతున్నాయి. అందుకు ఈ లెక్కలే ఎగ్జాంపుల్.ఇప్పుడే కాదు. గత సర్కారు హయాంలోనూ ఏపీకి ఇవ్వాల్సిన నిధులు ఇచ్చామంటోంది కేంద్ర ప్రభుత్వం. ప్రధానంగా అమరావతి, విశాఖలకు భారీగా డబ్బులు కుమ్మరించామని చెబుతోంది. సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ పథకం 1.0 & 2.0 లో భాగంగా అమరావతికి 72 కోట్లు, విశాఖకు 52 కోట్లు ఇచ్చినట్టు వెల్లడించింది. పార్లమెంట్‌లో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు లిఖిత పూర్వకంగా ఆన్సర్ ఇచ్చారు.2019 మార్చి 6న CITIIS పథకం అమలుకు ఏపీలో ఒప్పందం జరిగిందని కేంద్రమంత్రి తెలిపారు. గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న 39 స్కూల్‌స్‌ల అప్‌గ్రేడేషన్ కోసం కేంద్రం 52 కోట్లు ఇచ్చినట్టు చెప్పారు.సీఐటీఐఐఎస్ 1.0 కింద అమరావతి నగరానికి 15 ఇహెల్త్, వెల్‌నెస్ సెంటర్‌లు, 15 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు, 14 ప్రైమరీ స్కూల్స్, ఒక బహుళ ప్రయోజన స్మశాన వాటిక అభివృద్ధికి ప్రతిపాదించామని కేంద్రమంత్రి తెలిపారు. ఇందుకోసం 72 కోట్లు మంజూరు చేస్తే.. అయితే 66.47 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని కేంద్ర మంత్రి లోక్‌సభకు తెలిపారు.2023 మే 31న CITIIS 2.0 పథకం స్టార్ట్ అయింది. నగరాల్లో వ్యర్థాల నిర్వహణ, రాష్ట్రాల్లో వాతావరణ సంస్కరణలు ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. 21 స్టేట్‌స్‌ను ఎంపిక చేయగా ఇందులో ఏపీ కూడా ఉంది. 2025 మార్చి 3 కుదిరిన ఒప్పందం మేరకు ఆంధ్రప్రదేశ్‌కు 23 కోట్లు కేటాయించింది కేంద్రప్రభుత్వం.



# గుజరాత్‌దే గెలుపు.. బోణీ కొట్టిన టైటాన్స్..

రాణించిన సాయి సుదర్శన్, ప్రసిద్ధ్ కృష్ణ
ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. తమ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై పోరాడిన గుజరాత్...మలి పోరులో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సొంతగడ్డపై సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ ఈసీజన్‌లో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సాధికారిక అర్ధసెంచరీతో పోరాడే స్కోరు అందుకున్న టైటాన్స్.. నిలకడైన బౌలింగ్‌తో ముంబైని కట్టడి చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ విజృంభణతో గుజరాత్ భారీ విజయాన్ని అందుకుంది. గుజరాత్ టైటాన్స్ జూలు విదిల్చింది. శనివారం సొంతగడ్డపై ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ 36 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 196/8 స్కోరు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్(41 బంతుల్లో 63, 4ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు బట్లర్(39), కెప్టెన్ గిల్(38) రాణించారు. ముఖ్యంగా గత సీజన్ ఫామ్‌ను తిరిగి కొనసాగిస్తూ సుదర్శన్ అహ్మదాబాద్‌లో గత ఆరు ఇన్నింగ్స్‌లో ఐదు అర్ధసెంచరీలు సాధించాడు. హార్దిక్‌పాండ్యా(2/29) రెండు వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ముంబై 160/6 స్కోరు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ(2/18), సిరాజ్(2/34) ముంబై పతనంలో కీలకమయ్యారు. పిచ్ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకుంటూ అటు పేసర్లతో పాటు స్పిన్నర్లు రాణించడంతో గుజరాత్ విజయం నల్లేరు నడక అయ్యింది. ప్రసిద్ధ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.
మొదట టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా..గుజరాత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఓపెనర్లు సుదర్శన్, గిల్..గుజరాత్‌కు మెరుగైన శుభారంభం అందజేశారు. గిల్ బౌండరీల ఖాతా తెరువగా, సుదర్శన్..బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లో రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన ముజిబ్ ఐదో ఓవర్‌లో సుదర్శన్ ఓ ఫోర్, సిక్స్‌తో చెలరేగితే..గిల్ ఫోర్ అరుసుకోవడంతో 15 పరుగులు వచ్చి చేరాయి. అదే దూకుడు కొనసాగిస్తూ చాహర్ బౌలింగ్‌లో గిల్ సిక్స్, ఫోర్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి ముంబై వికెట్ కోల్పోకుండా 66 పరుగులు చేసింది.
ఈ సీజన్‌లో పవర్‌ప్లేలో ఒక జట్టు వికెట్ కోల్పోకపోవడం ఇది తొలిసారి. పవర్‌ప్లే తర్వాత ఇన్నింగ్స్ మందగించగా, హార్దిక్ 9వ ఓవర్‌లో నమన్ క్యాచ్ ద్వారా గిల్ ఔట్ కావడంతో తొలి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత బట్లర్ వచ్చి రావడంతోనే సిక్స్, ఫోర్‌తో విరుచుకుపడ్డాడు. సుదర్శన్, బట్లర్‌ర వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరుబోర్డును ముందుకు నడిపించారు. ఇన్నింగ్స్ జోరందుకుంటున్న తరుణంలో బట్లర్‌ను ఔట్ చేయడం ద్వారా గుజరాత్‌కు ముజిబ్ బ్రేక్‌లు వేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సుదర్శన్ సమయోచితంగా వ్యవహరిస్తూ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. 50 పరుగుల తేడాతో చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. షారుఖ్(9), సుదర్శన్, తెవాటియా(0), రూథర్‌ఫర్డ్(18), రషీద్‌ఖాన్(6), సాయికిషోర్(1) వెంటవెంటనే ఔటయ్యారు.
లక్ష్యఛేదనలో ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సిరాజ్ తొలి ఓవర్‌లో ఓపెనర్ రోహిత్‌శర్మ(8) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్వింగ్‌ను సరిగ్గా అర్థం చేసుకోని రోహిత్ తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. రికల్టన్(6)కూడా సిరాజ్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. దీంతో 35 పరుగులకే ముంబై ఓపెనర్లను కోల్పోయింది. ఈ దశలో తిలక్‌వర్మ(39), సూర్యకుమార్(48) ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో తిలక్, సూర్య వెనుదిరిగారు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రాబిన్ మింజ్(3) ఘోరంగా నిరాశపరిచాడు ఆఖర్లో కెప్టెన్ పాండ్యా(11), నమన్ ధీర్(18 నాటౌట్), సాంట్నర్(18 నాటౌట్) పోరాడినా లాభం లేకపోయింది. గుజరాత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరగడంతో ముంబై ఓటమి ఎదుర్కొవాల్సి వచ్చింది.

**సంక్షిప్త స్కోర్లు**
గుజరాత్: 20 ఓవర్లలో 196/8(సుదర్శన్ 63, బట్లర్ 39, హార్దిక్ 2/29, రెహమాన్ 1/28),
ముంబై: 20 ఓవర్లలో 160/6(సూర్యకుమార్ 48, తిలక్ 39, ప్రసిద్ధ్ 2/18, సిరాజ్ 2/34)



# వేసవి వేడికి విరుగుడు


■ రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. జనాల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో.. అనేక ఆరోగ్య సమస్యలూ పలకరిస్తున్నాయి. చాలామందిలో వేసవిలో వేడికారణంగా వాంతులు, వికారం, తలనొప్పి, అజీర్ణం వంటి సమస్యలు మొదలవుతాయి. ఇలాంటి సమయంలో కొన్ని ఆహారపదార్థాలు.. వేసవి వేడికి విరుగుడుగా పనిచేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ కడుపును చల్లగా ఉంచుతాయి.

**కడుపులో వేడికి కారణాలు**
కొన్ని ఆహారపు అలవాట్లు.. వేసవిలో కడుపులో వేడిని పెంచేస్తాయి. వంటల్లో కారం ఎక్కువగా వాడటం, మాంసాహారం, ధూమపానంతోపాటు టీ, కాఫీలు అతిగా తీసుకోవడం, సరైన సమయంలో తినకపోవడంతోపాటు కొన్నిరకాల మందులు కూడా కడుపులో వేడి పెరగడానికి కారణం అవుతాయి.

**జాగ్రత్తలు**
వేసవిలో ఆహారపు అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సీజన్‌లో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. నూనెలో వేయించినవి, కారంగా ఉండే ఆహార పదార్థాలను తగ్గించాలి. పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. ఉదయం ఖాళీ కడుపుతోనే గోరువెచ్చని నీరు తాగాలి. నిద్రలేచిన 12 గంటల్లోపే అల్పాహారం తీసుకోవాలి. ఎక్కువ సమయంపాటు ఖాళీ కడుపుతో ఉండకూడదు. ఇక రోజంతా నీరు తాగుతూనే ఉండాలి.

**ఇవి తీసుకుంటే చాలు..**
పుదీనా: వేసవిలో పుష్కలంగా లభించే తాజా పుదీనాను ఆహారంలో భాగం చేసుకోవాలి. పుదీన నీళ్లు తాగినా.. కడుపులో ఆమ్లం ఇట్టే తగ్గిపోతుంది.
**తులసి ఆకులు: బ్రష్ చేసిన వెంటనే.. రెండుమూడు తులసి ఆకులను నమిలి మింగేయాలి. ఖాళీ కడుపుతో తులసి ఆకులను నమలడం వల్ల కడుపులో నీటి పరిమాణం పెరుగుతుంది. కడుపులో ఆమ్లాన్ని తగ్గిస్తుంది. తులసి ఆకులతో టీ చేసుకొని తాగినా.. మంచి ఫలితాలు కనిపిస్తాయి.**
**సోంపు:** కడుపును చల్లగా ఉంచడంలోనూ, వేడిని తగ్గించడంలో సోంపు సమర్థంగా పనిచేస్తుంది. భోజనం తర్వాత కాస్త సోంపు నమిలితే.. కడుపులో చికాకు తగ్గుతుంది. సోంపు నీటిని కూడా తాగవచ్చు.
**అరటిపండు:** వేసవిలో ప్రతిరోజూ ఒక అరటి పండు తినాలి. వీటిలో అధిక మొత్తంలో లభించే పొటాషియం.. కడుపులో ఆమ్లాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వేడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
**పాలు:** వేసవిలో వేడి పాలు నచ్చకుంటే.. చల్లని పాలే తాగాలి. అల్పాహారంగా ప్రతిరోజూ ఒక కప్పు చల్లని పాలు తాగితే.. ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. ఇందులోని కాల్షియం.. కడుపు వేడిని తగ్గిస్తుంది. చల్లదనాన్ని అందిస్తుంది.

జయభేరి సినిమా
07
30-03-2025
ఆదివారం
jayabheridaily.com



# సితారకి ఇంత క్రేజ్ ఏంటి..

సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ టాప్ హీరోగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఆయన ఇప్పుడు రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ చిత్రంతో మహేష్ క్రేజ్ మరింత పెరగనుంది. అయితే కృష్ణ కొడుకుగా కాకుండా తనకంటూ మహేష్ బాబు ఎలా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారో ఇప్పుడు సితార కూడా మహేష్ కూతురిగా కాకుండా తనకంటూ సపరేట్ ఇమేజ్ ఏర్పరచుకుంది. సినిమాలలోకి రాకపోయిన సోషల్ మీడియా ద్వారా మంచి ఇమేజ్ అందిపుచ్చుకుంది. చిన్నవయసులోనే ఇన్ స్టాగ్రామ్ ఖాతాతో అత్యధిక ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈ చిన్నారి భారీగా ఆర్జిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో తనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత విషయాలను పంచుకోవడంద్వారా సితార క్రేజ్ మరింత పెరుగుతూ పోతుంది. పలు సంస్థలకి బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా సితార ఉంది. రీసెంట్‌గా తన తండ్రితో కలిసి ఓ యాడ్ చేసింది సీతూ పాప. అయితే సితార లుక్, ఆమె వెతున్న తీరు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తండ్రిని మించిన అందం అంటూ ఫ్యాన్స్ తెగ కామెంట్లు పెడుతున్నారు. డాన్స్ అంటే ఎంతో ఇష్ట పడే సితార.. తన తండ్రి సినిమాల్లోని పాటలకు డ్యాన్స్ చేసి మహేష్ అభిమానులను ఖుషీ చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సినిమాలలోకి సితార వస్తే మాత్రం ఆమె రేంజ్ మరో లెవల్‌కి వెళ్లడం ఖాయంగా కనిపిస్తుంది. గతంలో PMJ జ్యువెల్లర్స్ కి బ్రాండ్ అంబాసిడర్‌గా చేసింది సితార. ఇప్పుడు పీఎంజే జ్యువెలర్స్ మరో కొత్త బ్రాంచ్ ఓపెన్ చేయనుంది. వీరికి బ్రాండ్ అంబాసిడర్ గా సితార ఘట్టమనేని ఉండటంతో తనే షాప్ ఓపెనింగ్ కి వస్తుంది మార్చ్ 30 ఆదివారం ఉగాది నాడు ఉదయం పది గంటలకు హైదరాబాద్ పంజాగుట్టలోని కొత్త PMJ జ్యువెల్లర్స్ షోరూంని సితార ప్రారంభించనుంది. ఈ విషయం తెలిసి మహేష్ ఫ్యాన్స్ ఎగిరి గంతులేస్తున్నారు. సితారని చూసేందుకు మహేష్ అభిమానులు భారీ ఎత్తున రానున్నట్టు తెలుస్తుంది..

# నేడే మెగా ఓపెనింగ్..



సకల అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటే తప్ప యుద్ధరంగంలోకి అడుగుపెట్టని వీరుడు లాంటివాడు దర్శకుడు అనిల్ రావిపూడి. ఆయన ప్రీప్రొడక్షన్‌కి ఎక్కువ సమయం తీసుకునేది అందుకే.. ముందు కథ పక్కాగా రావాలి. తర్వాత బౌండ్ స్క్రిప్ట్ సిద్ధం కావాలి. పాత్రధారులంతా తన పాత్రలకు సెట్టయ్యేలా అమరాలి. అప్పుడుకానీ లొకేషన్లోకి ఎంట్రీ ఇవ్వరు. ఓ విధంగా అనిల్ విజయాలకు కారణమదే. అలాగే.. సినిమా ప్రమోషన్స్ విషయంలోనూ అనిల్ దూకుడు అలాగే ఉంటుంది. ఎప్పుడూ బయటకు రాని వెంకటేష్‌తోనే ప్రమోషన్స్‌లో స్టెప్పులేయించిన ఘనుడు అనిల్. అవసరమైతే తాను డ్యాన్సులేస్తాడు.. అందరితో వేయిస్తాడు. తాను చేస్తున్న సినిమాపై ఆడియన్స్‌లో హైప్ తీసుకురావడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తాడు. త్వరలో ఆయన చిరంజీవిని డైరెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో చిరంజీవికి లవ్‌స్టోరీ ఉండదనీ, డ్యూయెట్లు అసలే వుండవనీ.. ఇది పెళ్లీడుకొచ్చిన పిల్లల తండ్రి పాత్రనీ.. అయితే.. మెగా యాక్షన్‌కి, మెగా కామెడీ టైమింగ్‌కి మాత్రం ఢోకా ఉండదని ఇప్పటికే వార్తలు వచ్చేశాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికమైన వార్త వెలుగు చూసింది. ఇందులో విక్టరీ వెంకటేశ్ కూడా ఓ కీలక పాత్రలో కనిపిస్తారట. ఆ పాత్ర నిడివి తక్కువే అయినా.. ప్రాముఖ్యత మాత్రం ఎక్కువే ఉంటుందని తెలుస్తున్నది. టాలీవుడ్ ఫోర్ పిల్లర్స్‌గా చెప్పుకునే చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్‌లలో ఏ ఒక్కరూ కూడా మిగతా ముగ్గురు సినిమాల్లో నటించిన దాఖలాల్లేవు. అనిల్ పుణ్యమా అని తొలిసారి ఈ నాలుగు పిల్లర్స్‌లో రెండు పిల్లర్స్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నాయి. ఇదే నిజమైతే అభిమానులకు విజువల్ ఫీస్టే. మెగాస్టార్, అనిల్ రావిపూడి సినిమా ఓపెనింగ్ ఉగాది పర్వదినం సందర్భంగా నేడే జరుగనున్నది.



# ఇలియానా చెల్లి ఇప్పుడు ఇలా..

మాస్ మహారాజ రవితేజ కిక్ అప్పట్లో సూపర్ హిట్ అయింది. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రవితేజ కెరీర్‌లో టాప్ బ్లాక్ బాస్టర్‌గా నిలిచింది. 2009 లో రిలీజైన ఈ సినిమాలో ఇలియానా హీరోయిన్. తమిళ నటుడు శ్యామ్ కీలక పాత్ర పోషించాడు. ఈ మూవీ తర్వాత అతని పేరు కిక్ శ్యామ్‌గా పేరు వచ్చింది. అలాగే ఈ సినిమాలో రవితేజ, బ్రహ్మానందం మధ్య వచ్చే సన్నివేశాలు కడుపు ఉబ్బేలా నవ్విస్తాయి. కిక్ సినిమాలో ప్రతి పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ సినిమాలో ఇలియానా చెల్లిగా నటించిన అమ్మాయి గుర్తుందా..? మూవీలో కనిపించేది కొద్ది సేపు అయినా తన బ్యూటీ ఆకట్టుకుంది ఆ క్యూటీ. సినిమాలో తొలుత రవితేజను ఇష్టపడ్డ యువతిగా మెప్పించిన ఈ అమ్మడి పేరు ఆషీకా బతిజా. కిక్ తర్వాత తను సినిమాలు చేయలేదు. చదువుపై ఫోకస్ పెట్టి లండన్ వెళ్లిపోయింది. ఆ తర్వాత మోడలింగ్ రంగంలో స్థిరపడింది. అయితే ఈ సినిమా చూసినప్పుడల్లా.. ఈ అమ్మాయి ఏమయింది..? ఇప్పుడు ఎలా ఉంది.? ఏం చేస్తుంది? అని నెటిజన్స్ సెర్చ్ చేస్తున్నారు. ఆ వివరాలు మీ ముందుకు తీసుకొచ్చాం. తన మ్యారేజ్ చేసుకుని ఫారెన్‌లో సెటిల్ అయిపోయింది. అలాగే ఓ బిడ్డకు జన్మనిచ్చింది. చిత్రపరిశ్రమకు దూరంగా ఉంటున్నా... సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్. తన ఫోటోలు, వీడియోలు తరుచుగా షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే ఆమెకు సంబందించిన లేటెస్ట్ ఫోటోలపై ఓ లుక్ వేద్దాం పదండి...

# ఒక్క వీడియోతో కెరీర్ నాశనం..

బాలీవుడ్ సినీప్రపంచంలో ఇప్పుడు స్టార్ పిల్లలు రాణిస్తున్నారు. ఫిల్మ్ బ్యాగ్రౌండ్ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి వరుస సినిమాలతో అలరిస్తున్నారు. కానీ కొంతమంది సినీతారలు నేపథ్యం, ప్రయాణం పూర్తిగా భిన్నంగా ఉండడం వలన వారికి ప్రత్యేక శ్రద్ధ ఇస్తారు. ఇప్పుడు మనం మాట్లాడుకోబోయే హీరోయిన్ అలాంటి కథే. ఆమె జీవితం పూర్తిగా సినిమాతో కూడుకున్నది. రియా అక్క రైమా సేన్ సైతం ప్రముఖ నటి. ఫ్యామిలీ మొత్తం నటీమణులే ఉండడంతో రియా తన నటనా ప్రయాణాన్ని ఐదేళ్ల వయసులోనే ప్రారంభించింది. తన తల్లితో కలిసి ఓ సినిమాలో నటించింది. ఆ తర్వాత 1991లో 'విష్కన్య' చిత్రంలో బాలనటిగా కనిపించింది. ఫేమస్ సింగర్ ఫల్గుణి పాఠక్ రూపొందించిన 'యాద్ పియా కి ఆనే లగీ'లో కనిపించిన తర్వాత రియా మరింత పాపులర్ అయ్యింది. స్టైల్ చిత్రంతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంది. అయితే రియా స్టార్ స్టేటస్ అందుకుంటున్న సమయంలోనే 2005లో ఒక ప్రైవేట్ వీడియో లీక్ అయ్యింది. ఈ క్లిప్ చాలా త్వరగా వైరల్ అయింది. ఆ వీడియో ఫేక్ అని రియా, అష్మిత్ ఖండించారు. ఆ ఘటన తర్వాత రియా బెంగాలీ, తమిళం, తెలుగు, మలయాళం, ఇంగ్లీష్ చిత్రాల్లో నటించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత రియా సంతోష్ శివన్ మలయాళ చిత్రం 'అనంతభద్రం' (2005) లో పెద్ద బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత కొన్నాళ్లు తన స్నేహితుడు శివం తివారీతో ప్రేమలో ఉన్న ఆమె.. 2017లో అతడిని పెళ్లి చేసుకుంది. ఇప్పటికీ వెబ్ సిరీస్ సేస్తుంది రియా.






# రామ్ చరణ్ బర్త్‌డే పార్టీ..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ గత గురువారం తన 40వ పుట్టిన రోజుని జరుపుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సినీ ప్రముఖులంతా సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక పుట్టినరోజు కానుకగా.. రామ్ చరణ్ హైదారాబాద్‌లోని ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మెగా పార్టీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ పార్టీకి రామ్ చరణ్ కుటుంబంతో పాటు అతడి స్నేహితులు పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు వచ్చినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com